Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం, 07 సెప్టెంబర్ 2024

పేజీలు: 06



# మళ్ళీ చిరుతపులి సంచారం.

## మా గ్రామం లోకి మళ్ళీ పులి వస్తుంది సారు..

## మమ్మల్ని కాపాడండి..

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో పులి సంచారం. గత వారం రోజుల క్రితం హజీపూర్ తండా గ్రామ పంచాయతీ లోని కట్టకింది తండా గ్రామంలో విద్యుత్ షాక్ తో చిరుత మృతి చెందిన విషయం విధితమే. పంట పోలలలోకి అడవి జంతువులు వస్తుండడంతో పంట పాడైపోతుందని, రైతులు పంట కాపలాగా విద్యుత్ షాక్ పెట్టడం తో పులి మృతి చెందడం తో గ్రామ ప్రజలు ఇప్పటికీ కోలుకోలేక పోయారు. కానీ మళ్ళీ అదే గ్రామంలోకి మళ్ళీ చిరుత సంచరించడంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కానీ అటవీ శాఖ అధికారులు పులి భయం నుండి ప్రజలను కాపాడాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.



# బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేను కోరిన బిజెపి నాయకులు

బిక్కనూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని మల్లుపల్లి- పెద్ద మల్లారెడ్డి ప్రధాన రహదారి పై భారీ వర్షాలకు బ్రిడ్జ్ బీటలు వాడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విషయాన్ని మల్లుపల్లి బిజెపి గ్రామ అధ్యక్షుడు మాలే నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని శుక్రవారం బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మాలే లక్ష్మి, బీజేవైఎం మండల కమిటీ సభ్యుడు మోకాళ్ళ సందీప్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల కమిటీ సభ్యుడు బోరెడ్డి వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

- వదినను కత్తితో పొడిచి చంపిన మరిది...
- డెంగి జ్వరం తో విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి.
- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ.

(వివరాలు లోపలి పేజీలో....)

# మెడికల్, వైద్యం పేరుతో నయా దందా..

## అనుభవం లేకున్నా వైద్యం... విచ్చలవిడిగా మెడికల్ షాపులు





రాజంపేట, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండలం లో పేరుగాంచిన ఓ పెద్దాయన పేరు తో గ్రామాలలో విచ్చలవిడిగా వైద్య సేవలు చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అర్హతలు అనుభవం లేకున్నా గ్రామాలలో విచ్చలవిడిగా ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసుకొని పక్కనే ఓ మెడికల్ షాప్ ఏర్పాటు చేసుకొని ఇరువురు కుమ్మక్కై వైద్య సేవల కోసం వస్తున్న పేద ప్రజలను ఆసరాగా చేసుకొని సరికొత్త నయా దందాకు తెర లేపుతున్నారు. ప్రథమ చికిత్స వైద్యం పక్కనేని మెడికల్ షాపు ఏర్పాటు చేసుకొని నాటు వైద్యం తో పాటు వివిధ రకాల వ్యాధులకు తాము మందులు ఇస్తామని సరికొత్త ఆలోచనతో పేద ప్రజలకు మోసం చేస్తున్నారు. వైద్యం నయం అయిందంటే తమ పేరు చెప్పుకుంటూ..? ఒకవేళ వైద్యం నయం కాకుంటే ఓ పెద్దాయన డాక్టర్ పేరు చెప్పుకుంటూ అక్కడికి రెఫర్ చేస్తూ ఆయనకున్న అనుభవాన్ని ఆయనకున్న పేరుకు మచ్చ చేస్తున్నారు. దీంతో అది గ్రహించలేక ఓ పెద్దాయన వారి మాటలు వీరి మాటలు విని తన పరువును తానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. తమ వద్ద వైద్యం నేర్చుకున్న వారు సైతం ఈ పెద్దాయన పేరును వాడుకుంటూ సరికొత్త దందాకు. తెర లేపుతున్నారు. అంత తెలిసిన ఆ పెద్దాయన అటు కక్కలేక ఇటు మింగలేక ఏమి చేయాలో తెలియక తల వాడుకుంటూ, పరిస్థితి ఎలా చక్కదిద్దాలో తెలియక అయోమయంలో పడుతున్నట్లు తెలుస్తుంది. మండలంలోని గుండారం, కొండాపూర్, ఆర్గొండ, రాజంపేట, తలమడ్ల తో పాటు వివిధ గ్రామాలలో మెడికల్ షాపు యాజమాన్యంతో కుమ్మక్కై వైద్య సేవలు చేస్తున్నారు. రోజుకు ఎంతమంది పేషెంట్ వచ్చారు తమకు ఎంత చెల్లించాలంటూ రాత్రి లెక్కలు కట్టబెట్టుకుంటున్నట్లు బహిరంగ విమర్శలు నిలబడుతున్నాయి. సీజనల్ వ్యాధులతో ఆర్.ఎం.పి ఎంపీల వద్దకు వస్తే డబ్బులకు కక్కుర్తి పడి ఏదో ఒక మందు ఇచ్చి కాలం వెలదీస్తున్నారు. మండలంలో వివిధ గ్రామాలలో వైద్య సేవలు వికటించి ప్రాణాల మీదికొచ్చినప్పటికిని సంబంధిత వైద్యాధికారులు కనీసం తనిఖీలు చేపట్టి ఎలా జరిగింది అని విచారణ చేపట్టిన దాఖలు లేవు. మరి వారికి వీరికి ఏం సంబంధాలు ఉన్నాయో ఏమో తెలియదు కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అర్హత అనుభవం లేకున్నా తాము పెద్ద వైద్యులమంటూ గ్రామాలలో విచ్చవిడిగా సెలైన్లు పెట్టి అందులో ఇంజక్షన్ల ద్వారా పేద ప్రజల నుండి డబ్బులను వసూలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో పెద్ద

2

# నేడు వినాయక చవితి.. కొలువుదీరనున్న గణనాథుడు

## మండపాలు సిద్ధం చేసిన నిర్వాహకులు. తొమ్మిది రోజులు పూజలందుకోనున్న గణపతి

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్,06, సూర్య మేజర్ న్యూస్: పార్వతీ పారమేశ్వరుల ప్రాణ పుత్రుడు. గణనాథుడు నేడు కొలువుదీరనున్నాడు. ఉంద్రలయ్యాకు దండాలు పె డుతూ నిత్య పూజలు అందించేందుకు భక్తులు సమాయత్తమయ్యారు. విఘ్నాలు తొలగించు వినాయక.. అంటూ మండపాల్లో వెలసిన దేవదేవుడికి విన్నవించే రోజు ప్రారంభం కానున్నది. ఏ కార్యం తలపెట్టినా ఆది పూజలు అందేది వినాయకుడికే. ఏ వ్రతం చేపట్టినా గణపతి స్తోత్రంతోనే పూజలు ప్రారంభించడం అనవాయితీ. మండపాల్లో కొలువుదీరనున్న వినాయకుడు మండలంలోని అన్ని గ్రామాలలో మండపాలను ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు విగ్రహాలను సిద్ధం చేసుకున్నారు. మరికొందరు మండపాల నిర్వాహకులు విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో విగ్రహాలను తీసుకెళన్నారు. పండుగ వేళ పూజ సామగ్రి కోసం ప్రజలు రోడ్లపైకి రావడంతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి.



గణనాథుడునీ తరలిస్తున్న దృశ్యం..





ముస్తాబైన మండపాలు

# మెడికల్, వైద్యం పేరుతో నయా దందా..

( మొదటి పేజీ తరువాయి )

ఆసుపత్రికి వెళ్లాలంటే డబ్బులు భయంతో గ్రామస్థాయిలో ఉన్న వైద్యుల దగ్గరికి వెళ్తే మరింత దోపిడీ ఎక్కువైతుందని బహిరంగంగానే మండల ప్రజలు వాపోతున్నారు అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పట్ల పలువురు గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి అసలు నకిలీ వైద్యుల భరతం పట్టి మెడికల్ షాపుల దందాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## తూతూ మంత్రంగా తనిఖీలు....

రాజంపేట మండలం లో విచ్చలవిడిగా వైద్యం చేస్తూ పేద గ్రామీణ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యుల తీరు మారడం లేదు. అర్హతలు అనుభవం లేకున్నా గ్రామాలలో విచ్చలవిడిగా ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసుకొని పక్కనే ఓ మెడికల్ షాప్ ఏర్పాటు చేసుకొని ఇరువురు కుమ్ముక్కై మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ దందా కొనసాగిస్తున్నారు. మండలంలో రెండు సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు అవేమీ పట్టించుకోకుండా ఇలా వచ్చామా అలా వెళ్ళామా అన్నట్టుగా తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులిపేసుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు కనీసం సమాచారం లేకుండానే, మండల స్థాయి అధికారుల సమన్వయం లేకుండా తనిఖీలు చేపట్టిన తీరుపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. మండలంలో ఆర్ఎంపి, పిఎంపీల ఆగడాలు మితిమీరి పోతున్నప్పటికీ చర్యలు తీసుకునే నాధుడు కరువయ్యారు. తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ముందస్తుగా సమాచారం తెలుసుకున్న ఆర్ఎంపి పిఎంపీలు ఆసుపత్రులకు తాళం వేసుకున్నట్లు విమర్శలు వినిపించాయి. తనిఖీలు చేసి హెచ్చరికలు జారీ చేయాల్సిన అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే మండలంలో ఇద్దరు ముగ్గురు చేస్తున్న వైద్యంతో తమకు పెద్ద ఎత్తున తలనొప్పులు వస్తున్నాయని వారితో వేగలేకపోతున్నామని ఎన్నిసార్లు మొత్తుకున్నా వారు పనితీరు మారడం లేదని తోటి ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులే వాపోతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకుంటారా లేదా మౌనంగా ఉంటారా అని మండల ప్రజలు వాపోతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉత్తమ డిపో మేనేజర్ అవార్డ్ గ్రహీత

## సాయన్నకు ఘనంగా సన్మానం

కమ్మర్పల్లి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 06

ఇటీవలే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ డిపో మేనేజర్ గా అవార్డ్ పొందినటు వంటి నాగపూర్ గ్రామ వాస్తవ్యులు నల్ల సాయన్నకి కమ్మరపల్లి మండల అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కమ్మర్పల్లి మండల కేంద్రంలో రైతు వేదిక నందు సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అంబెద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ., రాష్ట్ర స్థాయి అవార్డ్ గ్రహీత సాయన్న నిజామాబాద్ జిల్లాలోని మారు మూల కమ్మర్పల్లి మండలం నాగపూర్ గ్రామం నిరుపేద కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఈరోజు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డిపో మేనేజర్ గా అవార్డ్ పొందడం మన అందరికి గర్వకారణం,అలాగే మృదు స్వభావి,స్నేహ శైలి సేవతత్పర్యులు, బహుజన వాదీ అయిన సాయన్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉత్తమమైన, నాణ్యమైన సేవలు అందించి నిజామాబాద్ 2 డిపో ను అన్ని రంగాలలో అగ్రగ్రామీగ నిలిపినందుకు గాను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఎండి సజ్జనర్ చేతుల మీదుగా తీసుకోవడం చాలా గర్వకారణం. అలాగే యువకులు అందరూ కూడా సాయన్నను ఆదర్శంగా తీసుకుని పేదరికాన్ని సాకుగా తీసుకోకుండా మంచిగా చదువు



కొని అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి ప్రయాణించాలని తెలిపారు. అలాగే రాను న్న రోజుల్లో ఇంకా శాఖాపరంగా ఉన్నత పదవులు పొందాలని ,రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందాలని కోరారు.అనంతరం సాంగ సభ్యులందరి సమక్షంలో పులమలతో శాలువా కప్పి మెమెంటో తో సత్కరించారు. సన్మాన గ్రహీత నల్ల సాయన్న మాట్లాడుతూ., మండల అంబెద్కర్ యువజన సంగం ఆధ్వర్యంలో నాకు రాష్ట్ర స్థాయి అవార్డ్ వచ్చిన సందర్భంగా ఇంత మంచి సన్మాన సభను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు మీరు ఆశించిన విదంగా ఇంకా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మన మండలానికి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తానని చెప్పారు,అలాగే నేను స్థాయిలో ఉ ఒడడానికి కృషిచేసిన నా తల్లిదండ్రులకు,స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు.

# వంట మనిషి ఏర్పాటు పరీక్ష నిర్వహించిన అధికారులు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 06



రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వంట మనిషి ఏర్పాటు కొరకు మండల స్థాయి అధికారులు పరీక్షను నిర్వహించారు. శుక్రవారం కస్తూర్బా పాఠశాలలో వంట మనిషి కొరకు దరఖాస్తు చేసుకున్న తొమ్మిది మందికి డెమో ప్రకారంగా వంటలను చేసే కార్యక్రమాని పరీక్షాను నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యత మైనటువంటి ఆహారాన్ని అందించడానికి కావలసిన వివరాలను ఇంటర్వ్యూ ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించడానికి, రుచికి తగిన విధంగా ఉండేలా వారిని నియమకం చేపడం జరుగుతుందని తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఆర్ఐ రవికుమార్, కస్తూర్బా ప్రిన్సిపల్ శ్యామల, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సొసైటీ సిఈఓగా ఎవరిని నియమించలేదు

గాంధారి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 06

గాంధారి ప్రాతమిక సహకార సంఘం సొసైటీ ఇంచార్జి సిఈఓ ఎవరిని నియమించలేదని జిల్లా కో ఆపరేటివ్ అధికారులు తెలిపారు. ఇటీవల గాంధారి సెక్రటరీ మోహన్ రెడ్డి పదవి విరమణ పొందగా ఇప్పటి వరకు ఎవరిని ఇంచార్జి గా నియమించలేదు. కేవలం గాంధారి సొసైటీ పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగిని సెక్రటరీ గా నియమించాలని పాలకవర్గం తీర్మానం చేసినట్లు అధికారులు తెలిపారు. తీర్మానం కాపీ కూడా జిల్లా కార్యాలయానికి అందలేదని తెలిపారు. ఒకవేళ సొసైటీ పాలకవర్గం తీర్మానం కాపీ జిల్లా అధికారులకు అందితే అప్పుడు ఇంచార్జి గా ఎవరిని నియమించాలో తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతానికి అయితే గాంధారి సొసైటీ లో పని చేస్తున్న ఉద్యగి సెక్రటరీ బాధ్యతలు అదనంగా చేస్తున్నట్లు సమాచారం ఉందని జిల్లా సొసైటీ అధికారులు తెలిపారు.

# నాగిరెడ్డిపేట్ కాలేజీలోని

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కాలేజ్ ను సందర్శించారు. కళాశాలలోని సమస్యలను విద్యార్థలను, లెక్చరర్లను అడిగి తెలుసుకున్నారు. మండలానికి కొత్తగా మంజూరైన కళాశాలలో లెక్చరర్ల కొరత, ఫర్నిచర్ కొరత, క్లాస్ రూమ్స్ కొరత ఉందని విద్యార్థులు నాయయకుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కాలేజీ ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళతామని, త్వరలోనే ఎమ్మెల్యే కాలేజీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు శ్రీధర్ గౌడ్, మండల నాయకులు రామచంద్రారెడ్డి, విక్రాంత్ రెడ్డి, గంగారెడ్డి, వాసు రెడ్డి, దివిటీ కిష్టయ్య, నర్సింహారెడ్డి, ఇమామ్, సుధాకర్, శ్రీరామ్ గౌడ్ , వెంకట్ రెడ్డి , మసూద్, మహేందర్, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ కట్ట పెద్ద గంగారం మరణం తీరని లోటు.

ఎడపల్లి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ పార్టీ పోచారం గ్రామ సభ్యుడు, రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు కట్ట పెద్ద గంగారం నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించాడు. అతని అంత్యక్రియలు శుక్రవారం పోచారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ బోధన్ డివిజన్ కార్యదర్శి డి రాజేశ్వర్ మాట్లాడుతూ., దాదాపుగా ఎనిమిది సంవత్సరాల నుండి రైతు సంఘం సభ్యుడిగా ఉంటూ, రైతు పోరాటాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రతి కార్యక్రమానికి హాజరైతు అందరితో కలిసి మెలిసి ప్రజలతో మమేకమైనటువంటి వ్యక్తి కామ్రేడు కట్ట పెద్ద గంగారం అనారోగ్యంతో మృతి చెందడం, రైతు సంఘానికి సిపిఎంఎల్ ప్రజాబంథా పార్టీకి తీరని లోటు,కామ్రేడ్ గంగారం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశ రవి, కట్ట పెద్ద లక్ష్మన్న, గైని సాయిలు, కొండ్ర లక్ష్మణ్, పోశెట్టి, శ్రీపతి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 15న రెడ్ల ఆత్మీయ సమ్మేళనం

రాజంపేట, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

ఈ నెల 15న రాజ బహద్దూర్ వెంకట రామారెడ్డి విద్యాపరిషత్ ట్రస్ట్ అధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. శుక్రవారం రాజంపేట మండలంలో తొమ్మిది గ్రామాలలో ఆహ్వాన పత్రికలు అందజేసారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కు అధిక సంఖ్యలో పాల్గొని సభ విజయవంతం చేయాలని కోరారు. ట్రస్ట్ ప్రతినిధులు కొలమి రాజకుమార్ రెడ్డి, బాణాల మల్లారెడ్డి, కుంట సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు సంపత్ రెడ్డి, సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రాజిరెడ్డి, గణపతి రెడ్డి,కిషన్ రెడ్డి, బాపురెడ్డి, కిష్టరెడ్డి తదితరులు ఉన్నారు.



## తాహాశీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవలే నూతనంగా నాగిరెడ్డిపేట్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రావును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, క్రమశిక్షణ సభ్యులు రామచంద్రారెడ్డి, నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు విక్రాంత్ రెడ్డి, ఇమామ్, సుధాకర్, శ్రీరామ్ గౌడ్, వెంకట్ రెడ్డి, మసూద్, వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన నూతన మండల ప్రత్యేక అధికారి

బిచ్కుంద, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

బిచ్కుంద మండల నూతనంగా మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా పి నగేష్, AD mines & geology kamareddy పదవీ బాధ్యతలు చేపట్టినట్లు బిచ్కుంద మండల పరిషత్ ఇంచార్జ్ అధికారి గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారంగా తేదీ 05.09.2024 బాధ్యతలు ఆయన పదవి బాధ్యతలను చేపట్టినట్లు బిచ్కుంద ఇన్చార్జ్ ఎంపీడీవో తెలిపారు.



# వదినను కత్తితో పొడిచి చంపిన మరిది

♦ భాగిర్థిపల్లి గ్రామంలో ఘటన.. ♦ ఆస్తి తగాదాలే హత్యకు కారణం.

♦ న్యాయం జరిగే వరకు శవాన్ని తీయని బంధువులు.

భిక్కనూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

ఆస్తి తగాదాలతో సొంత వదినను కత్తితో పొడిచి కడతెర్చిన ఘటన మండలంలోని భాగిర్థిపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.., గత కొంతకాలంగా కన్న తండ్రి ఆరోగ్యం బాగాలేని కారణంగా తండ్రి ఆరోగ్యం బాగు చేయడానికి డబ్బుల కోసం ఉన్న భూమిని అమ్మడానికి మరిది సురేష్ ప్రయత్నించగా అమ్మకాన్ని నిరాకరించిన వదిన లావణ్య (40) అలియాస్ యేసుమణిని కోపంతో ఆమె మరిది సురేష్ హతమార్చాడు. గ్రామానికి చెందిన పోచయ్యకు రాములు, సురేష్ ఇద్దరు కుమారులు. పోచయ్యకు నాలుగు ఎకరాల భూమి ఉంది. ఈ మధ్యకాలంలో పోచయ్య అనారోగ్యం కారణంగా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం డబ్బుల విషయంలో రాములు భార్య లావణ్య, సురేష్ మధ్య వాగ్వాదం జరుగగా గ్రామ పెద్దలు పంచాయతీలో గొడవను సద్దుమణిగించారు. తీవ్ర అనారోగ్యానికి గురైన తండ్రి పోచయ్యను ఆస్పత్రిలో చూపించడానికి భూమి అమ్ముదామని వదిన లావణ్య కు, మరిది సురేష్ కు రెండు రోజుల నుండి గొడవలు జరుగుతున్నాయి. భూమి అమ్మడానికి నిరాకరించిన లావణ్యను శుక్రవారం వదినను వెనుక నుండి కత్తితో మెడ పై, వీపు భాగంలో దాడి చేశాడు. అడ్డువచ్చిన కుమారుడు జస్వంత్ ను సైతం హతమార్చే ప్రయత్నం చేయగా తప్పించుకున్నాడు. అన్న రాములు ను తోసేసి అడ్డు వచ్చిన వారిని సైతం కత్తితో బెదిరించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే లావణ్య బంధువులు అత్తమామలపై దాడి చేసే ప్రయత్నం చేశారు. దీంతో గ్రామంలో ఉదిత్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే సిఐ సంపత్ కుమార్: రాజంపేట, బిబిపేట్, బిక్కనూర్, దోమకొండ, ల నుండి స్పెషల్ పార్టీ పోలీసులు రంగంలోకి దిగారు. మృతురాలు లావణ్య కుమారుడు, భర్తకు న్యాయం చేస్తామని పోలీసులు లావణ్య బంధువులకు హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి సురేష్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్ తెలిపారు. తండ్రి పోచయ్య పై ఉన్న నాలుగు ఎకరాల భూమిని మృతురాలు లావణ్య కుమారుడి పేరు పై చేయాలని బంధువులు భీష్మించి కూర్చున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో గొడవలు సద్దుమణిగాయి.





## చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ పాల్గొన్న షబ్బీర్ అలీ

బీబీపేట్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎం గార్డెన్స్ లో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షబ్బీర్ అలీ హాజరయ్యారు. చత్రపతి యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెరమండ్ల మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుంది అని అన్నారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ., మట్టి గణపతిని పూజించడం వల్ల కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించి భక్తులకు అవగాహన కల్పించాలి, 20 వేల మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఒక అడుగు ముందుకు వేసిన చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారు ఇలాగే సమాజానికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి పనులు చేయాలని వారిని ప్రోత్సహించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా ఎన్నో చేపట్టి నా సహాయం కూడా తీసుకోవాలి వారిని కోరారు. వారు చేస్తున్న ఉచిత అంబులెన్స్ ఇంటింటి కీ జూట్ బస్తాలను పంపిణీ, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సమకూర్చడం వంటి పనులు చేస్తున్నారు అని వారిని అభినందించారు. చత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో పంటలకు ఏటువంటి నష్టం వాటిల్లలేదు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 06**



గత నాలుగైదు రోజులుగా కురిసినటు వంటి వర్షాలకు గోదావరి నది పరివాక ప్రాంతంలో నీట మునిగి పోయిన పంటలకు నష్టం వాటిల్లకుండా ఉ ఒడేందుకై బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో అధికారులు అప్రమత్తమై నీటిని దిగువకు విడుదల చేయడంతో పంటలకు ఎటువంటి నష్టం వాటిల్ల లేదని బోధన్ వ్యవసాయ శాఖ ఏడిఏ అలిం హైమద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది పరివాహక ప్రాంతంలో నీట మునిగిపోయిన సోయా మరియు ఇతర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి బుధ వారం రోజున గోదావరి నది ప్రవక ప్రాంతంలో నీటి ఉధృత విపరీతంగా ఉండడంతో చుట్టుపక్కల పంటలు నీట మునిగిపోవడంతో ఆయన పరిశీలించి ఎస్సారెస్పీ శాఖ అధికారులకు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి చరవాణిలో సంభాషించి నీటి ఉ ధృతిని తగ్గించేందుకు గేట్లను లేపి దిగువ ప్రాంతానికి విడుదల చేయాలని ఆదేశాలు తెలపడంతో మండలం లోని నది పరివాహక ప్రాంతంలోని పంటలు ముని గిపోయిన కాపాడటానికి కృషి చేసినటువంటి బోధన్ ఎమ్మెల్యేకు మండలంలోని కందకుర్తి, పేపర్ మిల్, నీలా గ్రామాల రైతులు కృతజ్ఞతలను తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లవేళలా ఉ ంటూ వారికి నష్టం వాటిల్లకుండా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పరిశీలనలో తాహ సిల్దార్ శ్రవణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, నాయకులు జావీదొద్దీన్, ధనుంజయ్, గయాసోద్దీన్, గంగా కృష్ణ, నరసయ్య, రవి, ఫుర్కన్, రామచందర్, విజయ్, మాజీ సర్పంచ్ ఖలీమ్, ఆయా గ్రామాల రైతులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## డెంగి జ్వరం తో విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి

**బిచ్కుంద, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**




బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థిని డెంగీ బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరణ లకి వెళితే బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని అయినటువంటి సిద్దేశ్వరి స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యాభ్యాసం చేస్తుంది. ఇటీవల గత వారం గురుకుల పాఠశాలలో డెంగీ జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం ఇంటికి వచ్చిన క్రమంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం బిచ్కుంద మండల కేంద్రంలో కలకలం రేపింది సదరు విద్యార్థిని బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని నిరుపేద కుటుంబానికి చెందినదిగా ఉండడం గమనించదగ్గ విషయం. సదరు కేజీబీవీలో పరిసరాలు అపరిశుభ్రత మూలంగా గురుకులంలో దోమల స్వైర విహారమ్ పెరిగి ఇలాంటి ఘటన చోటు చేసుకుందన్న వాదనలు వస్తున్నాయి.

## చెరువును సందర్శించిన ప్రభుత్వ సలహా దారుడు
## మహమ్మద్ షబ్బీర్ అలీ

**బీబీపేట, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



శుక్రవారం బీబీపేట్ పెద్ద చెరువు అధికారులతో సందర్శించారు. చెరువులో పాలు, పూలు, పసుపు కుంకుమలు, కొబ్బరి కాయలు, గంగమ్మకు సమర్పించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లా డుతూ., భారీ వర్షాలతో నష్ట పోయిన అన్నదాతలను ఆదుకుం టామన్నారు. బిబిపేట చెరువు నిండటం రైతులకు శుభ సూచకమన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పూర్తిగా నిండింది. స్థానిక రైతులు తన దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. రైతు రుణమాఫీ జరగని రైతుల కోసం గ్రామ గ్రామాన సర్వే చేసి కలెక్టర్ కార్యాలయంలో సహాయక కౌంటర్ ను ఏర్పాటు చేస్తాము. రైతులకు రుణమాఫీ చేసి ఆదుకుం టే ప్రతిపక్షాలు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు మింగుడు పడడం లేదని అన్నారు. ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేస్తూ తమ స్థాయిని తగ్గించుకుంటు న్నారు. అకాల వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కెసిఆర్ ఫామ్ హౌస్ లో కేటీఆర్ విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రజలు ఇక వారికి శాశ్వతంగా విశ్రాంతి ఇస్తారు. మండల అధ్యక్షుడు సుతార్ రమేష్, వివిధ గ్రామాల నాయ కులు మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు రుణాలు పంపిణీ

**మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 06**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొదటి విడతలో మాఫీ అయిన రైతులకు రుణాలను పంపిణీ చేసినట్లు విండో చైర్మెన్ భురోల్ల అశోక్ తెలిపారు. 70 మంది రైతులకు గాను రు.54,89,000 రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని రైతు సంక్షేమం కోసం సహకార సంఘాలు ప్రతినిత్యం పని చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షుడు శేఖర్, డైరెక్టర్లు, విండో కార్యదర్శి ప్రవీణ్, విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా కామారెడ్డి జిల్లా టిటియు అధ్యక్షుడు ముజబుద్దీన్ కు ఘనంగా శాలువాతో సన్మానం.
### యం ఈ వో ఏదుగని వెంకటేశం.

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ దినోత్సవ వేడుక సందర్భంగా ఎల్లారెడ్డి మండల ఉత్తమ ఉ పాధ్యాయ అవార్డును టి.టి.యు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు. యం డి ముజీబొద్దీన్ ను శుక్రవారం మండల విద్యాధికారి వెంకటేశం చేతుల మీదుగా శాలువా, పూలమాలతో సత్కరించి, మెమెంటో ను బహూకరించారు. అనంతరం మండల విద్యాధికారి వెంకటేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీ రాజులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వెంకటేశ్వర శర్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిబాబా, వివిధ సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు వెంకటి, అనిల్ కుమార్, యాదయ్య, శ్రీనివాస్, వినయ్ కుమార్, వెంకటయ్య తదితర ఉ పాధ్యాయ అవార్డు గ్రహీతలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**బిక్కనూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 15వ తేదీ బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రతినిధి నాగర్తి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ల సమస్యలపై, రెడ్డిల సంక్షేమం కోసం తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో చర్చించ డం జరుగుతుందని ఈ కార్యక్రమంలో గ్రామ రెడ్డి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ సంతోష్ రెడ్డి, గ్రామ రెడ్డి సంఘ ప్రతినిధులు మధుమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి.

బీర్కూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఏ డి ఏ అగ్రికల్చర్ అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ., నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక పారిశుద్ధ ఆయిల్ బాల్స్ వేయడం, గ్రామాలలో ఉన్న చెట్లను తొలగించడం, మురుగు కాలువను శుభ్రపరచడం, రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, గడ్డి మందు కొట్టడం, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఇంటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తప్పకుండా ప్రతి శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఇంచార్జ్ మండలాధికారి మెహబూబ్, బీర్కూర్ కార్యదర్శి గంగారం, అంగన్వాడి కార్యకర్తలు కార్యదర్శులు పాల్గొన్నారు.



## అంతంపల్లిలో పంట నష్టం

### వివరాలను సేకరించిన వ్యవసాయ అధికారి

బిక్కనూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటల వివరాలను మండల వ్యవసాయ అధికారిని రాఘవరెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో వరి పంట పెద్ద ఎత్తున భారీ వర్షాలకు నీట మునిగిందని, కూరగాయల పంటలు కూడా నీట మునిగి రైతులు నష్టపోయారని, పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి లిఖిత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ సర్వేను పరిశీలించిన కామరెడ్డి ఆర్డీఓ.

రాజంపేట, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండలంలో నిర్వహిస్తున్నటువంటి ఓటర్ సర్వేను కామారెడ్డి ఆర్డీవో వై రంగనాథరావు పరిశీలించారు. శుక్రవారం రాజంపేట మండల కేంద్రంతో పాటు గుండారం గ్రామాలలో ఆయన పర్యటించారు. అంతకు ముందు రాజంపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పలు రెవెన్యూ రికార్డులను పరిశీలించారు అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇంటింటా సర్వేను పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ నమోదుగా చేర్చుకోవాలని మరణించిన వారి, గ్రామాన్ని విడిచిపెట్టిన వారి వివరాలను తొలగించాలని తెలిపారు. అనంతరం గుండారం గ్రామంలో నూతనంగా పెట్రోల్ పంపు అనుమతులు కోసం దరఖాస్తు రాగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంట తాసిల్దార్ అనిల్ కుమార్, గిర్దవర్ సంతోష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## కామారెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 06





వినాయక చవితిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము కామారెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగినది. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయక చవితి పండుగను జిల్లాలోని ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం % ఏ% హెచ్ఓ చంద్రశేఖర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు, టీజీఓ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు, జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు మరియు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూలిన రైతు వేదిక పిఓపి

## బీటలు వారుతున్న సమావేశం హాల్ పిఓపి





రాజంపేట, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఓపి ఒక్కసారిగా కింద పడిపోయింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు ఒక్కసారిగా కార్యాలయం గదిలో పిఓపి పడిపోయి ప్రమాదకరంగా మారింది. అలాగే సమావేశపు గదిలో సైతం పెచ్చు లూడిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడూ కూలుతుందోనని భయంకర పరిస్థితి నెలకొంది. అయితే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేయడం వలనే ఇలాంటి పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నిత్యం వివిధ పనుల మీద వచ్చిన రైతులకు మండలంలోని వివిధ సమావేశాలకు ఈ రైతు వెదిక ఉపయోగపడుతుంది. సమావేశాలు జరిగినప్పుడు గానీ కార్యాలయం విధులు నిర్వహించే సమయంలో గాని పి ఓ పి కింద పడుంటే పెద్ద ప్రమాదం జరిగేది. ఎవరు లేని సమయంలో కింద పడడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## దేవతలనే నమ్మిన ప్రజలు.

సదాశివనగర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్



సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవతలకు గ్రామ పెద్దలు అందరు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గత నెల రోజులుగా విష జ్వరాలతో బాధపడుతున్నారు. దీనికి తోడు గ్రామంలో ఇద్దరు చిన్న పిల్లలు మృతిచెందగా ఇంటింటికి విష జ్వరాలతో బాధపడుతున్నారు. వైద్య క్యాంపులు పెట్టిన జ్వరాలు తగ్గకపోవడంతో గ్రామ పెద్దలు సమావేశమై గ్రామదేవతలకు పూజలు చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా మొదటి విడతగా పోత రాజులను పిలిపించి గ్రామంలో దేవతలకు నైవేద్యం పెట్టి గ్రామాన్ని కాపాడవలసిన దేవతలే అగ్రహం వ్యక్తం చేస్తే తాము బతకలేమని తమను కాపాడవలసిన మీరే తమకు ఇబ్బందుల గురిచేయద్దని గ్రామ పెద్దలు మొరపెట్టుకున్నారు. మరో నెల తర్వాత ముడుపు తీసి వేసవికాలంలో పండుగ చేస్తామని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, మాజీ సర్పంచులు రవీందర్ గౌడ్, భాస్కరరావు, స్థానిక సింగిల్ విండో చైర్మన్ గంగాధర్ మాజీ విడిసి అధ్యక్షులు కుమ్మరి కాశయ్య, గైని రమేష్, బాలచందర్, విట్టల్ రావు లింగం, రాజిరెడ్డి, కరెట్లపల్లి దత్తరావు, రుస్తుం రాజేశ్వరరావు, సుంకరి రమేష్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ.

## విచారణ కు ఆదేశాలు ఇచ్చిన ఆర్డీవో మన్నే ప్రభాకర్.





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం అర్ధరాత్రి విద్యార్థుల మధ్య గొడవ జరిగింది. రాత్రి పది తర్వాత ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ విద్యార్థుల మధ్య గత కొంత కాలంగా చిన్న మనస్పర్థలు ఉండగా, గురువారం అర్ధరాత్రి విద్యార్థుల మధ్య చిలికి చిలికి, చిన్న చిన్న గొడవలు కాస్త ఒకరినొకరు మాట మాట అనుకొని క్రికెట్ బ్యాట్లు, కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకునే స్థాయికి చేరింది. ఈ దాడిలో ముగ్గురు విద్యార్థులకు తలకు, చేతులకు బలమైన గాయాలు అయ్యాయి. మిగతా పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని గురుకుల పాఠశాల యాజమాన్యం రాత్రి ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం పాఠశాలకు తిసుకువచ్చి వారి తల్లిదండ్రులకు, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థుల గొడవ పట్ల వారి తల్లిదండ్రులు ఆందోళనను వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులు గొడవపడే స్థాయికి వచ్చినా కూడా మీరేం చేస్తున్నారు అంటూ పాఠశాల యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల గొడవ గురించి సమాచారం అందుకున్న జోనల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి గాయాల పాలైన విద్యార్థులతో మాట్లాడి, ప్రిన్సిపల్ నాగేశ్వర్ తో ఘటనపై విచారణ జరిపారు. ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్, తాసిల్దార్ మహేందర్ హుటా హుటిన గురుకుల పాఠశాల కళాశాలకు వచ్చి విచారణ చేపట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ., విద్యార్థుల మధ్య గొడవ జరిగిన విషయం వాస్తవమేనని, పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయని, ప్రమాదం ఏమి లేదని, ఘటనకు సంబంధించిన విషయమై పూర్తి విచారణ జరుపుతున్నామని బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జోనల్ అధికారిని ఫ్లోరెన్స్ రాణి మాట్లాడుతూ., విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదంతో ఈ ఘటన జరిగిందని, బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి వారితో మాట్లాడడం జరుగుతుందని అన్నారు. వారితో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, తహశీల్దార్ మహేందర్ కుమార్, ప్రిన్సిపాల్ నాగేశ్వర రావ్ తో టైర్ యస్ మండల అధ్యక్షుడు అధిములం సతీష్ గుప్తా, అట్కారి బబ్లూతో పాటు పలువురు రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారు

- యువకులను పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలి.
- ప్రతి మహిళను కలిసి బీజేపీ గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలి.
- మైనారిటీల బీజేపీ కి మద్దతు పలుకుతున్నారు.
- కామారెడ్డి ఎమ్మెల్యే.






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ కి సంబంధించి అన్ని మోర్చాల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనీ దళిత, గిరిజన, బీసీ తేడా లేకుండా అందరూ బీజేపీ సభ్యులుగా చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా యువకులను పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలనీ పిలుపునిచ్చారు. ప్రతి మహిళను కలిసి బీజేపీ గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలనీ అన్నారు. మైనారిటీల బీజేపీ కి మద్దతు పలుకుతున్నారనీ వారి దగ్గరకు వెళ్ళి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్, శ్రీకాంత్ వివిధ మోర్చా ల అధ్యక్షులు వేణు, బాల్ రాజు, భాస్కర్, నాయకులు వెంకటి, రాజశేఖర్ రెడ్డి, ఆనంద రావు, గంగారెడ్డి, నరేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# సదాశివనగర్ మండల ప్రత్యేక అధికారిగా చందర్ నాయక్

**సదాశివనగర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



సదాశివనగర్ మండల ప్రత్యేక అధికారిగా చందర్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఎంపిఒ సురెందర్ రెడ్డి, ఎపిఓ మధు, చారి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

**బీర్కూర్, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



బీర్కూర్ మండలంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువలు మెమోంటోల తో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల గాలయ్య, కార్యదర్శి రవీందర్ జెట్టి, ట్రేజరర్ సితలే రమేష్, సీనియర్ లయన్స్ విట్టల్, రషీద్, సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

# ఫ్రైడే డ్రై డే గా పాటించాలి.

- బాలాజీ నగర్ తండా ను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్
- ఆర్డీవో మన్నె ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు.

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో మన్నే ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుతో కలిసి ఎల్లారెడ్డి మునిసిపాలిటీ లోని ఆయా కాలనీ లను పరిశీలించారు. అనంతరం బాలాజీ నగర్ తండాను, మత్త మాల ఆరోగ్య కేంద్రాన్ని మరియు గ్రామపంచాయతీని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి స్కూల్, పరిసరాలను పరిశీలించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని తెలియజేశారు. గ్రామ పంచాయతీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిచ్చి మొక్కలను తొలగించి పచ్చదనంలో భాగంగా మొక్కలను పెంచాలని, కాలుష్యాన్ని నివారించాలని దోమల మందు పిచికారి చేయించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ., ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. విధులు, మురికి కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంపీ ఓ అతినారపు ప్రకాష్, మత్తమాల వైద్యులు డాక్టర్ శరత్ కుమార్ తో పాటు అంగన్ వాడి కార్యకర్త ఆశ వర్కర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





